మోదీ పాలనకు దేశ ప్రజల మద్దతు

అమీర్‌పేట, మే 5 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో నరేంద్ర మోదీ పాలన దేశానికి శ్రీరామరక్ష అని మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం బీకేగూడలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. దశాబ్ద కాలంగా దేశాన్ని అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. మోదీ పాలనకు దేశ ప్రజలు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



బీకే గూడలో స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న మర్రి శశిధర్‌రెడ్డి

విద్యావంతులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

బంజారాహిల్స్: విద్యావంతులు, మేధావులు, కాలనీ వాసులు అందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే సరైన నాయకుడు గెలుస్తాడని బీజేపీ సెంట్రల్ జోన్ ఉపాధ్యక్షురాలు జూటూరి కీర్తిరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట డివిజన్‌లో ఆమె ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులను కలిసి కిషన్‌రెడ్డి లాంటి నాయకులు గెలవడం వల్ల అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివకుమార్, కంది మోహన్‌రెడ్డి, మహేష్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని గెలిపించాలి

యూసుఫ్‌గూడ: వెంకటగిరిలో బీజేపీ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, పొన్నాల శ్రీనివాస్, నగునూరు సందీప్, భాను, తేజ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.





షేక్‌పేట, యూసుఫ్‌గూడ వెంకటగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న కీర్తిరెడ్డి, బరిగెల జ్ఞానేశ్వర్ తదితరులు

బీజేపీకి ఓబీసీల మద్దతు

పంజాగుట్ట: ఓబీసీల అభ్యున్నతికి పాటుపడిన బీజేపీకే లోక్‌సభ ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం. భాగ్యలక్ష్మి ప్రకటించారు. బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సలహాదారు యు. చిన్నయ్య ముదిరాజ్, దళిత కమిటీ కన్వీనర్ సైదులుతో కలిసి ఆమె మాట్లాడారు.

కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసివేస్తారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం అవాస్తవమని, దానిని తిప్పికొట్టాలన్నారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే ఉండదన్నారు. సమావేశంలో కమిటీ నాయకులు సువర్ణ, బి. లలిత, శ్రీనిధి, శ్రీకాంత్ లాల్, తిరుమల, ఉత్తమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలు మారే నాయకులను ప్రజలు ఆదరించరు

● ఖైరతాబాద్‌లో పద్మారావు రోడ్ షో

ఖైరతాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): పార్టీలు మారే నాయకులను ప్రజలు ఆదరించరని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన ఖైరతాబాద్ నియోజకవర్గంలోని కుందన్‌బాగ్, బీఎస్ మక్తా, హరిగేట్, ఎంఎస్ మక్తాలలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం రాజ్‌నగర్, మారుతీనగర్, బీజేఆర్ నగర్, న్యూ సీఐబీ క్వార్టర్స్‌లో పాదయాత్ర చేశారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఖైరతాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, కంటోన్మెంట్ ఇన్‌చార్జి గజ్జెల నగేష్, ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్ శ్రీనివాస్, గజ్జెల ఆనంద్ కుమార్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్‌లో రోడ్‌షో నిర్వహిస్తున్న పద్మారావుగౌడ్

కాంగ్రెస్, బీజేపీకి ఓటువేస్తే ఒరిగేదేమీ లేదు

సికింద్రాబాద్: కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే ప్రజలకు ఒరిగేదేమీ లేదని పద్మారావుగౌడ్ అన్నారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ఆదివారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మినిస్టర్ రోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద నుంచి కాచిబౌలి, వెంగళరావునగర్, సీ-లైన్, ఎఫ్-లైన్, గై దిన్ బాగ్, నల్లగుట్ట, నల్లగుట్ట మసీదు తదితర ప్రాంతాల్లో వారు ప్రచారం నిర్వహించారు.

పద్మారావును గెలిపిస్తే సికింద్రాబాద్ అభివృద్ధి

అమీర్‌పేట: బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు అధ్యక్షతన ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది పద్మారావుగౌడ్‌ను ఎంపీగా గెలిపిస్తే సికింద్రాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అశోక్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఉత్తం సింగ్, గులాబ్‌సింగ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు చెప్పే వారిని నమ్మొద్దు

సనత్‌నగర్: బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి ఆదివారం ఎస్‌ఆర్‌టీ నెహ్రూపార్కు, నాగ రాజేశ్వరినగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాయమాటలు చెప్పేవారిని నమ్మొద్దన్నారు. కారు గుర్తుకు ఓటేసి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ చెన్నయ్య

రిజర్వేషన్లు కొనసాగాలంటే.. బీజేపీని ఓడించాల్సిందే

ఖైరతాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కొనసాగాలంటే బీజేపీని ఓడించాల్సిందేనని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య అన్నారు. ఆదివారం ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌వద్ద అంబేడ్కర్ స్మారకభవన్‌లో రాజ్యాంగం, రిజర్వేషన్లను పరిరక్షించుకుందాం అనే అంశంపై జేఏసీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. చెన్నయ్య మాట్లాడుతూ.. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందన్నారు. మాలలందరూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. దళిత బహుజనులతో పాటు మైనారిటీలతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తామన్నారు. బీఆర్‌ఎస్ దళితులను వంచించిందని, హామీలిచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. దళిత సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి వారి జీవితాలతో చెలగాటం ఆడిందని వాపోయారు. సమావేశంలో జేఏసీ ప్రతినిధులు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నె శ్రీధర్‌రావు, కాడారం వినయ్‌కుమార్, పి. భానుప్రకాష్ టి.రాజేష్, రాకేష్, కృష్ణమూర్తి, శ్రీకాంత్ ఎల్ల తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి నిగమాగమంలో

సిల్క్ అండ్ కాటన్ ఫ్యాబ్ ఆఫ్ ఇండియా వస్త్ర ప్రదర్శన

బంజారాహిల్స్, మే 5 (ఆంధ్రజ్యోతి): క్రాఫ్ట్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని సత్య సాయి నిగమాగమంలో సిల్క్ అండ్ కాటన్ ఫ్యాబ్ ఆఫ్ ఇండియా వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శనను ఆదివారం టాలీవుడ్ వర్ధమాన నటి సౌమ్యా జాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో సిల్క్ హ్యాండ్లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికీ వాటిపై వన్నె తగ్గలేదన్నారు. దేశంలోని పలు నగరాల చేనేత కారులు ఒకే వేదికలో పట్టు, కాటన్ హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు జయేష్ మాట్లాడుతూ.. ప్రదర్శనలో దేశంలోని 14 నగరాల నుండి చేనేత కారులు, చేతి పని బృందాలు సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్‌మెటీరియల్ వంటి 70 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచినట్టు వివరించారు. ప్రదర్శన ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.



చీరను ప్రదర్శిస్తున్న సినీ నటి సౌమ్యాజాను

శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

మాదాపూర్, మే 5 (ఆంధ్రజ్యోతి): శిల్పారామంలో చెన్నై నుండి విచ్చేసిన ప్రముఖ భరతనాట్య గురువర్యులు కలైమామణి రోజా కణ్ణన్ శిష్యబృందం ఆదివారం ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. కామాక్షి స్వరజతి, శోభిల్లు, సప్తస్వర, ఆనంద నర్తన ప్రకాశం, నను పాలింప, మాయామా, ఎందరో మహానుభావులు, మంగళం అంశాలను రోజా కణ్ణన్, రేవత్య అనంత కృష్ణన్, సహన సెల్వగణేష్, శ్వేతా శంకరన్, భువనేశ్వరి, వైష్ణవి, నివేద హరీష్, రంగనాయకి విజయరాఘవన్ ప్రదర్శించారు. రోజా కణ్ణన్‌ను సత్కరించి కళాకారులను అభినందించారు.



కళాకారుల నృత్య ప్రదర్శన



క్రీడాకారులతో కోచ్ అనిల్ తయ్యప్ప, కల్లెం శ్రీనివాసరెడ్డి తదితరులు

క్రీడాకారులకు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

ఎర్రగడ్డ, మే 5 (ఆంధ్రజ్యోతి): జీటీఎస్ కాలనీ గ్రౌండ్లో ఆదివారం క్రీడాకారులకు ఉచిత శిక్షణ తరగతులను బీజేపీ నాయకురాలు దేరంగుల ప్రసన్న జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోచ్ అనిల్ తయ్యప్ప మాట్లాడుతూ.. విద్యార్థులకు వేసవిలో ఉచితంగా పలు క్రీడల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. సంఘ సేవకుడు కల్లెం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఆదివారం స్లో సైక్లింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామని తెలిపారు.

'పుస్తక పఠనాన్ని విస్మరించరాదు'

చిక్కడపల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి): సాంకేతికాభివృద్ధి ఎంత పెరిగినా పుస్తక పఠనం తప్పనిసరి అని ఎస్‌బీఐ మాజీ ఏజీఎం చింతలపూడి త్రినాథరావు అన్నారు. పుస్తక పఠనం కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయగాన సభలో ఏఎం రాజా, మాధవపెద్ది, పిఠాపురం పాడిన పాటల సంకలనం మధుర గాన సుమాలు పుస్తక పరిచయ సభ జరిగింది. పుస్తక సంకలనకర్త నారాయణ డీవీవీఎస్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా త్రినాథరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విజ్ఞానాభివృద్ధికి పుస్తకాల పఠనం చాలా అవసరం అన్నారు. త్రినాథరావుకు నటగాన సాహిత్య సేవా విశారద మహానంది, న్యాయవాది చెంది మహేంద్రరెడ్డికి సామాజిక న్యాయ మహానంది పురస్కారాలు బహూకరించారు. పల్లా సోమసుందరం, నాగరాజు, నృసింహదేవర ఆదినారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగి ఓటును అమ్ముకోవద్దు

పంజాగుట్ట, మే 5 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో రాజకీయ నాయకులు ఇచ్చే డబ్బు, మద్యానికి ఆశపడి ఓటును అమ్ముకోవద్దని జైభారత్ జస్ట్ ఓట్ తెలంగాణ ప్రచార కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల అన్నారు. కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడదాం కరపత్రాన్ని, మా ఓట్లు అమ్మబడవు అనే డోర్ స్టిక్కర్లను జైభారత్ గ్రేటర్ హైదరాబాద్ ముఖ్య సమన్వయకర్తలు బి.ఆర్ ప్రసాద్, వెంకటరమణ, అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు విజయశంకర స్వామి, జైభారత్ అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి మల్లికా వల్లభతో కలిసి ఆవిష్కరించారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జైభారత్ జస్ట్ ఓట్ తెలంగాణ ప్రచార కమిటీ నాయకులు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీలతో సంబంధం లేకుండా సమర్థులైన వారిని ఎన్నుకోవాలని సూచించారు. జస్ట్ ఓట్ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నామని, ప్రజలను చైతన్యం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రలోభాలకు లొంగి ఓటును అమ్ముకోవద్దన్నారు. నవనీత చోర బాలకృష్ణ మఠం వ్యవస్థాపకులు బాలకృష్ణానందస్వామి మాట్లాడుతూ.. మతతత్వ పార్టీలకు ఓటు వేయొద్దన్నారు. సమావేశంలో కమిటీ నాయకులు పి.రమణ, కె.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్ఐఏఎస్ కాలేజీలో హైదరాబాద్ హెరిటేజ్ ఎగ్జిబిషన్

బంజారాహిల్స్, మే 5 (ఆంధ్రజ్యోతి): నగరానికి ప్రపంచ స్థాయి యునెస్కో గుర్తింపు రావాలని, చారిత్రక కట్టడాలు ఉన్న హైదరాబాద్‌ను హెరిటేజ్ నగరంగా ప్రకటించాలని జవహర్ లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్ కాలేజీ ఏర్పాటు చేసిన హెరిటేజ్ ఎగ్జిబిషన్ ఆలోచింపజేసింది. బంజారాహిల్స్‌లోని జేఎన్ఐఏఎస్ కాలేజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌ను కాలేజీ రిజిస్ట్రార్ డాక్టర్ దేవరకొండ సురేష్, డాక్టర్ వసంత శోభ ఆదివారం ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌లో ఆర్కిటెక్ విద్యార్థులు నగర చరిత్రపై రూపొందించిన చార్ట్‌లు, నమూనాలు, హైదరాబాద్ గొప్పతనాన్ని ప్రతిబింబించే ఎన్నో చిత్రాలు, నిర్మాణాలను, విద్యార్థులు, చరిత్రకారులు తయారు చేసిన వందలాది నమూనాలను డిజిటలైజ్ చేసి ప్రదర్శించారు. ఈసారి యునెస్కో సదస్సుకు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరాన్ని యునెస్కో గుర్తించేలా కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ శాలిని కాకాని, ఏకే సౌజన్య పి.జోషి, ప్రియాంక, డాక్టర్ ఇ. శివనాగిరెడ్డి, ప్రొఫెసర్ వీవీఎల్ నరసింహం, శంకర్ నారాయణ్, అశోక్ బైరి, కల్పన రాఘవేంద్ర, శ్రీనివాస్, మూర్తి పాల్గొన్నారు.



నమూనాలను తిలకిస్తున్న విద్యార్థులు

దాతల సహకారంతో ప్రసన్నాంజనేయస్వామి ఆలయం అభివృద్ధి

ఎర్రగడ్డ, మే 5 (ఆంధ్రజ్యోతి): ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం దీప స్తంభం ఏర్పాటు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి చెన్నారెడ్డి మాట్లాడుతూ.. దేవాలయాన్ని దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని, దాతలు వంశీ మోహన్ రెడ్డి, శోభారెడ్డి సహకారంతో దీప స్తంభం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాలయ ఈవో కృష్ణ, కమిటీ సభ్యులు జి. నరేందర్ రెడ్డి, మంజులారెడ్డి, కళ్యాణి, చిర్రావూరి శివరామకృష్ణ, కేహెచ్ఎస్ శర్మ, బి. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో దాతలు వంశీమోహన్‌రెడ్డి, శోభారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు చెన్నారెడ్డి తదితరులు

సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం

రాంనగర్, మే 5 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల్లో అంతర్లీనంగా నిక్షిప్తమైన సృజనాత్మకతను వెలికితీయడానికి తెలంగాణ బాలోత్సవం సంస్థ ఎంతో కృషి చేస్తుందని కేంద్ర బాల సాహితీవేత్త చొక్కాపు వెంకటరమణ ప్రశంసించారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం సమ్మర్ క్యాంపు ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 22వ తేదీ వరకు బాలోత్సవం సమ్మర్ క్యాంపు కొనసాగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో విద్య ఒక్కటే కాదని కళలు, క్రీడల్లోనూ ప్రావీణ్యత సాధించాలని చిన్నారులకు సూచించారు. చిన్నారుల్లో జ్ఞాపకశక్తిని ఫోకస్ చేసి ప్రతిభాపాటవాలను మెరుగుపరిచే సమ్మర్ క్యాంపును తెలంగాణ బాలోత్సవం విజ్ఞానదాయకంగా నిర్వహిస్తుందన్నారు.



మాట్లాడుతున్న రమేష్

విజ్ఞానదర్శిని ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ.. పిల్లలకు విజ్ఞానశాస్త్ర, సామాజిక పర్యావరణ, ప్రకృతి పాఠాలు, మానవ సంబంధాలు వంటి విషయాలపై అవగాహన పెంపొందించుకోవడానికి సమ్మర్ క్యాంపులు దోహదపడతాయన్నారు. తెలంగాణ బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆంగ్ల భాష మోజులో పడి తెలుగు మరిచిపోతున్న ఈతరానికి తెలుగు మాధుర్యాన్ని పంచే బాధ్యత, అమ్మదనాన్ని, తెలుగు ధనాన్ని తెలంగాణ బాలోత్సవం నేర్పిస్తుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం కార్యదర్శి ఎన్. సోమయ్య, ఉపాధ్యక్షురాలు మమత కె. సుజావతి, కోశాధికారి బుచ్చిరెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

తెలంగాణ స్టేట్ అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంప్రదాయ కళలను రాబోయే తరానికి అందించాలని ఐఏఎస్ విశ్రాంత అధికారి వీఎస్ విష్ణు, హరికథా కళాకారులు ఉమామహేశ్వరి, డిఫెన్స్ అకౌంట్స్ అదనపు కంట్రోలర్ సంగీత అన్నారు. అంతర్జాతీయ నాట్య దినోత్సవం సందర్భంగా ది డ్యాన్స్ ఇండియా సంస్థ మ్యాగజైన్ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయగానసభలో తెలంగాణ స్టేట్ అవార్డుల ప్రదాన సభ జరిగింది. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ.. అవార్డులు ప్రోత్సాహాన్ని ఇవ్వడంతోపాటు సమాజప్రగతికి తమ రంగాల ద్వారా మరింత కృషి చేసేలా ప్రోత్సహిస్తాయన్నారు. సిల్వర్ గుంగ్రూ అవార్డును నృత్యగురువులు కళాకృష్ణకు, పసుమర్తి శేషుబాబుకు అందజేశారు. వివిధ రంగాలకు చెందిన యశోద ఠాకూర్, మహ్మద్‌రఫీ, సంజయ్‌జోషి, మంతా శ్రీనివాస్, చారి, మధుసూదన్, మాధవిశర్మ, పవన్‌కుమార్, మంజు, సోను, మృత్యుంజయం శర్మ, లక్ష్మీప్రియకు అవార్డులు అందజేశారు. కార్యక్రమ నిర్వాహక సంస్థ కో-ఆర్డినేటర్ ఎం. భారతి, బీఆర్ విక్రమ్‌కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామ్యవాద సాహితీ రుషి మహాకవి శ్రీశ్రీ

సామ్యవాద సాహితీ రుషి మహాకవి శ్రీశ్రీ అని ప్రముఖ సాహితీ విమర్శకులు ప్రొఫెసర్ పులికొండ సుబ్బాచారి అన్నారు. తెలుగు భాషా చైతన్యవేదిక, కుసుమ ధర్మన్న కళాపీఠం ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయగానసభలో మహాకవి శ్రీశ్రీ జయంతి సభ జరిగింది. సుబ్బాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. శ్రీశ్రీ శ్రామిక జీవుల సౌభాగ్యానికి తన కవితాశక్తిని ధారపోశారన్నారు. ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

మియాపూర్, మే 5 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. మియాపూర్‌లో మహిళ, గుండ్ల పోచంపల్లిలో ఓ వ్యక్తి కనిపించకుండా పోయారు. సికింద్రాబాద్ రైల్వేనగర్‌కాలనీకి చెందిన పల్లపు లక్ష్మి(40) మియాపూర్ మాతృశ్రీనగర్‌లో సహాయ స్వచ్ఛంద సంస్థలో పేషెంట్ కేర్‌టెకర్‌గా పనిచేస్తోంది. ఈనెల 3వ తేదీన ఇంటికి వస్తున్నానని, మియాపూర్ బస్టాప్ వద్ద బస్సు ఎక్కినట్లు కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చింది. ఆమె ఇంటికి వెళ్లలేదు. లక్ష్మి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు మియాపూర్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు.



పల్లపు లక్ష్మి

టీ తాగేందుకు వెళ్లి..

పేట్‌బషీరాబాద్: టీ తాగేందుకు వెళ్లి ఓ వ్యక్తి కనిపించకుండాపోయాడు. గుండ్ల పోచంపల్లిలో నివసిస్తున్న కొమ్ము పాపయ్య(60) గతనెల 30వ తేదీ ఉదయం 7 గంటలకు టీ తాగేందుకు ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడి ఆచూకీ లభించకపోవడంతో కుమారుడు గోపాల్ పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పాపయ్య

అంజన్‌కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం. అంజన్‌కుమార్ యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మైనార్టీ విభాగం చైర్మన్ మహమ్మద్ మొహసిన్ ఖురేషి, నాయకులు ఎస్ఎస్‌కే ఆకాష్, ఎ. యాదగిరి యాదవ్, టీఎస్ శ్రీనివాస్ తదితరులు

\- ఎర్రగడ్డ, ఆంధ్రజ్యోతి

ఎన్ఎస్‌యూఐ ఖైరతాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా

జీవన్‌రాజ్ రాథోడ్

బంజారాహిల్స్, మే 5 (ఆంధ్రజ్యోతి): ఎన్ఎస్‌యూఐ ఖైరతాబాద్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జీవన్‌రాజ్‌రాథోడ్ నియమితులయ్యారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ ఆయనకు ఆదివారం నియామక పత్రం అందజేశారు. జీవన్‌రాథోడ్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయారెడ్డి, నాయకుల ధన్‌రాజ్‌రాథోడ్, బాబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ముజఫర్‌కు స్వీటు తినిపిస్తున్న విజయారెడ్డి

కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్‌గా ముజఫర్

ఖైరతాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ మైనారిటీ విభాగం చైర్మన్‌గా ముజఫర్ (ముజ్జు లాల) నియమితులయ్యారు. ఆయనకు గ్రేటర్ కమిటీ చైర్మన్ అర్షద్ షేక్ నియామకపత్రం అందజేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి ఆయనను అభినందించి మిఠాయిలు తినిపించారు. ముజఫర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

వాచ్‌మన్ రూమ్‌లో బంగారు నగలు చోరీ

యూసుఫ్‌గూడ, మే 5 (ఆంధ్రజ్యోతి): ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్ రూమ్‌లో బంగారు నగలు మాయమయ్యాయి. కళ్యాణ్‌నగర్ ఫేజ్-1లో హర్షా అపార్ట్‌మెంట్‌లో అమ్మాజీ, లవరాజు దపతులు పనిచేస్తున్నారు. గతనెల 27వ తేదీ రాత్రి రూమ్ తలుపులు తెరిచి బయట నిద్రపోతున్నారు. తెల్లవారు జామున 2.25 గంటలకు చప్పుడు వినపడడంతో రూమ్‌లో ఓ వ్యక్తి ఉన్నాడు. అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా పారిపోయాడు. అల్మారాలో చూడగా అందులో భద్రపరిచిన పుస్తెలతాడు, నల్లపూసల గొలుసు కనిపించలేదు. చోరీ అయ్యాయని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పార్క్ చేసిన కారులో బ్యాగ్..

రోడ్డు పక్కన పార్క్ చేసిన కారులో బ్యాగ్ చోరీ అయింది. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన శివాజీ శ్రీనివాస్‌నగర్ వెస్ట్ డి-డ్యాన్స్ స్టూడియోలో డ్యాన్స్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 4వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో కారును రోడ్డు పక్కన పార్క్ చేసి విధులకు వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి అద్దాలు పగులగొట్టి ఉన్నాయి. కారులో ఉన్న బ్యాగు కనిపించలేదు. అందులో రూ. 5 వేలు, దుస్తులు ఉన్నాయి. బాధితుడు శనివారం రాత్రి పోలీసులు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రమైనగాయాలు

ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్పలో నివసిస్తున్న బసోడి శివకుమార్ పాన్ వ్యాపారం చేస్తుంటాడు.

ఈనెల 3వ తేదీన బేగంబజార్ వెళ్లి పాన్‌కు సంబంధించిన సామాన్లు కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో అమీర్‌పేట మైత్రివనం వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న జొమాటోలో పనిచేస్తున్న వ్యక్తి అతడిని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన శివకుమార్‌ను స్థానికులు అంబులెన్స్‌లో ప్రైమ్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి కుటుంబ సభ్యులు మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. బాధితులు శనివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కుషాయిగూడ, మే 5 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. చర్లపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం పెద్ద చర్లపల్లిలో బస్తీ దవాఖానా వద్ద సుమారు 55 సంవత్సరాల వయస్సుగల ఓ వ్యక్తి చనిపోయి ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి శరీరంపై ఎలాంటి గాయాలు లేవు. అతిగా మద్యం తాగడం లేదా వడదెబ్బ తగిలి చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడి సంబంధీకులు చర్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో లేదా 8712662722, 8712662788 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని పోలీసులు కోరారు.



వ్యక్తి మృతదేహం

నేను మీకు కొత్త కాదు..

మీరు నాకు తెలియని వారు కాదు

● బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల

● అభివృద్ధి కోసం కష్టపడే నన్ను ఆదరించండి, మీకు అండగా నిలుస్తా

మల్కాజిగిరి, మే 5 (ఆంధ్రజ్యోతి) : నేనేమీ మీకు కొత్త కాదు.. మీరు నాకు తెలియని వారు కాదు. నా పనితనం, నా శ్రమను మీరు చూశారు. ఎవరైతే ఎంపీగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారో ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి, మీ ఓటును వృథా కానివ్వకండి. అంటూ బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం ఆయన మల్కాజిగిరి సఫిల్‌గూడ పరిధిలోని జైన్స్ బాలాజీ గేటెడ్ కమ్యునిటీ నివాసితులతో ముఖాముఖి మాట్లాడారు. మంత్రిగా కరోనా సమయంలోనూ ఏ మంత్రి చేయనంత పని తాను చేశానని, కరోనాకు భయపడి ఎవరూ బయటకు రాకున్నా ఆస్పత్రులకు వెళ్లి కరోనా పేషంట్లలో ధైర్యం నింపానని అన్నారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని కానీ, బీఆర్ఎస్ అభ్యర్థిని కానీ ఎప్పుడైన చూశారా అని ఆయన అన్నారు. తనకు మద్దతునిచ్చి ఎంపీగా గెలిపించాలని అభివృద్ధిలో మల్కాజిగిరిని అగ్రభాగాన నిలుపుతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఉరపల్లి శ్రవణ్, డీ.ఎన్.వెంకటేష్, రాందాస్, ధన్‌రాజ్, బక్కనాగరాజు, జైన్స్ బాలాజీ నివాసితులు శివ, చలపతిరావు, జాకబ్, గణేష్ పాల్గొన్నారు.



నేతాజీనగర్‌కాలనీలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగా మధుసూధన్‌రెడ్డి

చంపాపేట : కమలంపువ్వు గుర్తుకు ఓట్లేసి మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి ఓటర్లను కోరారు. చంపాపేట డివిజన్‌లోని నేతాజీనగర్ కాలనీ, బైరామల్‌గూడ ఓల్డ్ విలేజ్, సీతారాంనగర్ కాలనీలలో ఆదివారం కార్పొరేటర్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో మోదీ పాలనను ప్రజలు తిరిగి స్వాగతిస్తున్నారని, మోదీతోనే దేశం అన్ని విధాలా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుంకరి రమేష్‌గౌడ్, యోగిరాజ్, పాశం శ్రీశైలం, బిహారీ ప్రసాద్, సాయి, విష్ణు, నర్సింహ, అంజి, శ్రవణ్‌కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జైన్స్ బాలాజీ గేటెడ్ కమ్యూనిటీ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్



ఓటర్లకు కరపత్రాలను పంచుతూ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు

కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే ఒరిగేదేమీ లేదు

● బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే ప్రజలకు ఒరిగేదేమీ లేదని సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ఆదివారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో ఆయన ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మినిస్టర్ రోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద నుంచి ప్రచారాన్ని ప్రారంభించి కాచిబౌలి, వెంగళరావునగర్, సీ-లైన్, ఎఫ్-లైన్, గై దిన్‌బాగ్, నల్లగుట్ట, నల్లగుట్ట మసీదు తదితర ప్రాంతాల్లో వారు ప్రచారం నిర్వహించారు. వారికి స్థానికులు కల్లు గీసేందుకు ఉపయోగించే కల్లు లట్టి, మోకు, ముస్తాక్‌లను బహూకరించారు.

అనంతరం పద్మారావు, తలసానిలు మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించడం ద్వారా స్పష్టం చేశారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అవే ఫలితాలు పునరావృతమవుతాయని పేర్కొన్నారు. మాయమాటల, దొంగ హామీల కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఓట్లేసి గెలిపించి, ఎంపీని చేస్తే కేంద్ర మంత్రి హోదా పొందిన జి.కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఏంచేశారని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు.



రాంగోపాల్‌పేట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు, తలసాని



పద్మారావుకు పూలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

ఇంటింటికీ కరపత్రాల పంపిణీ

అడ్డగుట్ట : సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు మద్దతుగా అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆదివారం అడ్డగుట్ట డివిజన్‌లో పద్మారావుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ, అందరినీ పలకరిస్తూ ఈసారి ఎంపీగా పద్మారావును గెలిపించాలని అభ్యర్థించారు.

సాయన్నలాగే నన్నుకూడా ఆదరించండి

● బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

సికింద్రాబాద్, తిరుమలగిరి మే 5 (ఆంధ్రజ్యోతి) : కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఆదివారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డ్ మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ నేతృత్వంలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మీ బిడ్డను నన్ను దీవించండి, ఎల్ల కాలం మీకు సేవ చేస్తా, మా తండ్రి దివంగత ఎమ్మెల్యే సాయన్న లాగానే నన్ను కూడా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి సమక్షంలో యూసఫ్, ఖ్వైద్ కాయంఖాని, ఖ్వైద్ షోన్‌పూర్వల్ల, షబ్బీర్ దాహోద్‌వల్ల, మున్నీర్ తరనవల్ల, షబ్బీర్‌లు పాల్గొన్నారు.



బోర ముస్లిం కమ్యూనిటీ సభ్యులతో సమావేశంలో నివేదిత



లాలమియా బస్తీలో నివేదిత ఎన్నికల ప్రచారం



6వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, రాగిడి లక్ష్మారెడ్డి

కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

● మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి

బౌద్ధనగర్, మే 5 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి కోరారు. ఆదివారం బౌద్ధనగర్‌లో డివిజన్ ఇన్‌చార్జి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గత పది సంవత్సరాల్లో భారతదేశానికి ఎనలేని అభివృద్ధి చేశారని, దేశం మరింత అభివృద్ధి చెందాలంటే నరేంద్రమోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలని, సికింద్రాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని రెండోసారి గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీజేపీని గెలిపించటానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు హన్మంతుముదిరాజ్, కో-ఆర్డినేటర్ ఓంప్రకాశ్, భైరిసురేష్, రేవంత్, మహిళాధ్యక్షురాలు భైరీ అమరావతి, జీ.ఎస్.నాగమణి, నర్సింగ్, రాజకుమార్, భాస్కర్, లడ్డూ తదితరులు పాల్గొన్నారు.



బౌద్ధనగర్‌లో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి తదితరులు



ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తున్న విజయలక్ష్మి

కేంద్ర పథకాలపై ఇంటింటి ప్రచారం

అడ్డగుట్ట : కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ ఓట్లు అడుగుతున్నామని బీజేపీ మహిళా మోర్చ సీనియర్ నాయకురాలు శ్యామల అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిషన్ రెడ్డి గెలుపు కోసం అడ్డగుట్ట డివిజన్‌లో ప్రతి ఇంటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్నాం. కేంద్రంలో మోదీ పథకాలపై అవగాహన కల్పిస్తూ ఓట్లు అడుగుతున్నామన్నారు. బీజేపీ మహిళా నాయకులు సంధ్య, భాగ్యలక్ష్మి, జ్యోతి, శిరీష పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించండి

చిలకలగూడ : కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకి బీజేపీని గెలిపించాలని సినీయర్ నాయకురాలు బండారు విజయలక్ష్మి పేర్కొన్నారు. మెట్టుగూడ డివిజన్ హమాల్‌బస్తీలో ఆదివారం సికింద్రాబాద్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజేష్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయలక్ష్మి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తుకి ఓటు వేసి కిషన్‌రెడ్డిని గెలిపించటానికి కార్యకర్తలు నిర్విరామంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో రమేష్, అంజయ్య, నవీన్‌తోపాటు బూత్ కమిటీ అధ్యక్షులు, బోర్డు కోఆర్డినేటర్లుపాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి : శ్రీగణేష్

● కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్

సికింద్రాబాద్, తిరుమలగిరి మే 5 (ఆంధ్రజ్యోతి): మునుపెన్నడూ, ఏ శాసనసభ్యుడూ చేయని రీతిలో సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను అన్ని రంగాల్లో అమోఘమైన రీతిలో అభివృద్ధి చేస్తానని, తనను ఎన్నికల్లో గెలిపించాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ అన్నారు. తిరుమలగిరి శాస్త్రినగర్‌లో అభ్యర్థి శ్రీగణేష్ పాదయాత్ర చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కాలనీలు, బస్తీల్లో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. అలాగే హోలీ ఫ్యామిలీ చర్చిలో రెవరెండ్ ఫాదర్ మారెడ్డి దీవెనలు, ఆశీర్వాదం పొందారు. సీనియర్ నాయకులు నాగనేని సరిత, రేమండ్ హార్వర్డ్, భవాని, చాముండి పాల్గొన్నారు.



చర్చిలో దీవెనలు అందుకుంటున్న శ్రీగణేష్



తిరుమలగిరిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శ్రీగణేష్

గురుతేజ్ బహదూర్ సాహెబ్‌జీ జయంత్యోత్సవాలు

బౌద్ధనగర్, మే 5 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి గురుద్వారాలో తొమ్మిదవ సిక్కు గురువు గురుతేజ్ బహదూర్ సాహెబ్జీ 403వ (ప్రకాష్ పురబ్) జయంతి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. ప్రబంధక్ కమిటీ, గురుద్వారా శ్రీగురుసింగ్ సభ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధిక సంఖ్యలో సిక్కులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం విశాల్ దీవాన్ (సాముహిక సమ్మేళనం)ను నిర్వహించారు. ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చిన సిక్కు బోధకులు జస్పాల్ సింగ్జీ, జగదేవ్ సింగ్జీ గుర్బానీ కీర్తనలు ఆలపించి, గుర్బానీ విచార్ (ప్రబోధాలు) భక్తులకు వివరించారు. గురుతేజ్ బహదూర్ సాహెబ్జీ చేసిన కృషిని వివరించి, ఆయన బోధనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు ఎస్.ప్రతాప్ సింగ్, ప్రధానకార్యదర్శి ఎస్.జస్వీందర్‌సింగ్ పాల్గొన్నారు.



సీతాఫల్‌మండి గురుద్వారాలో గురుబానీ కీర్తనలు ఆలపిస్తున్న సిక్కు బోధకులు

గౌడ కులస్థుల హక్కుల సాధనకు కృషి చేయాలి

● కవాడిగూడ గౌడ సంఘం ప్రతినిధులు

కవాడిగూడ, మే 5 (ఆంధ్రజ్యోతి): గౌడ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కవాడిగూడ గౌడ సంఘం అధ్యక్షుడు సానెం హరీష్‌గౌడ్, చీఫ్ ప్రమోటర్ దూడల శంకర్‌గౌడ్, రాజాగౌడ్ గౌడ సంఘం సభ్యులకు పిలుపునిచ్చారు. ఆదివారం కవాడిగూడ డివిజన్‌లో గౌడ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్థులు అన్ని రంగాల్లో వెనకబడ్డారని వారి అభివృద్ధి, సంక్షేమానికి నూతన గౌడ సంఘం కార్యాలయంలో ఉన్న ప్రతినిధులు కృషి చేయాలని కోరారు.

కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అంజయ్యగౌడ్, ప్రతాప్‌గౌడ్, మద్దెల చంద్రయ్యగౌడ్, మల్లేష్ గౌడ్, ప్రకాష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పెద్ది ప్రవీణ్‌గౌడ్, మదుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

● ఆచూకీ కోసం పోలీసుల కసరత్తు

కుషాయిగూడ, మే 5 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని చర్లపల్లి పోలీసులు స్వాధీనం చేసుకొని గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

ఆదివారం ఉదయం పెద్ద చర్లపల్లిలోని బస్తీ దవాఖానా ఎదురుగా ఖాళీ షట్టర్ ముందు దాదాపు 55 సంవత్సరాల వయసు కలిగిన ఓ వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అతడి వివరాల కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, అధికంగా మద్యం సేవించడం వల్ల గానీ, వడదెబ్బ తగిలి గానీ మృతి చెంది ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. మృతుడి గురించి సమాచారం తెలిసిన వారు చర్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ 8712662722, 8712662788 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు కోరారు.



రాగిడి గెలుపునకు కార్యకర్తల కృషి అవసరం

● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి, మే 5 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కార్యకర్తల కృషి ఎంతో అవసరమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి స్పష్టం చేశారు. ఈ వారం రోజులు కష్టపడితే విజయం మనదే అవుతుందని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం వినాయక్‌నగర్ డివిజన్‌లోని సీనియర్ నేత, ఉద్యమకారుడు బద్దం పరుశురాంరెడ్డి నివాసంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా మనం విజయం సాధించి రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, రావుల అంజయ్య, రాముయాదవ్, జేఏసీ వెంకన్న, కృష్ణమూర్తిగౌడ్, ఫరీద్, ప్రభాకర్‌రెడ్డి, సర్వేశ్‌యాదవ్, పేపర్ శ్రీను, పద్మ, తులసి పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయండి

మచ్చబొల్లారం : బీర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మచ్చబొల్లారం డివిజన్‌లోని సామల వెంకట్‌రెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఓల్డుబోయినపల్లిలో...

ఓల్డుబోయినపల్లి : బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఓల్డుబోయినపల్లి బీఆర్ఎస్ నాయకులు డివిజన్‌లో పెద్ద ఎత్తున్న ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఈద్గా, ఎస్సీబస్తీ, మాలబస్తీ, బడేగూడ, వార్డు ఆఫీస్ కార్యాలయం వద్ద ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంచుతూ కారుగుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీనియర్ నాయకుడు కర్రెజంగయ్య, హరినాథ్, బుర్రి యాదగిరి, మహిళా నాయకులు లలిత, స్వరూప, సంతోషి, సునంద, శ్రీలత, మంజుల పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి

వాచ్‌మన్ రూమ్‌లో బంగారు నగలు చోరీ

యూసుఫ్‌గూడ, మే 5 (ఆంధ్రజ్యోతి): ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్ రూమ్‌లో బంగారు నగలు మాయమయ్యాయి. కల్యాణ్‌నగర్ ఫేజ్-1లో హర్షా అపార్ట్‌మెంట్‌లో అమ్మాజీ, లవరాజు దపతులు పనిచేస్తున్నారు. గత నెల 27వ తేదీ రాత్రి రూమ్ తలుపులు తెరిచి బయట నిద్రపోతున్నారు. తెల్లవారుజామున 2.25 గంటలకు చప్పుడు వినపడడంతో రూమ్‌లో ఓ వ్యక్తి ఉన్నాడు. అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా పారిపోయాడు. అల్మారాలో చూడగా అందులో భద్రపరిచిన పుస్తెలతాడు, నల్లపూసల గొలుసు కనిపించలేదు. చోరీ అయ్యాయని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పార్క్ చేసిన కారులో బ్యాగ్ చోరీ

రోడ్డు పక్కన పార్క్ చేసిన కారులో బ్యాగ్ చోరీ అయింది. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన శివాజీ శ్రీనివాస్‌నగర్ వెస్ట్ డి-డ్యాన్స్ స్టూడియోలో డ్యాన్స్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 4వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో కారును రోడ్డు పక్కన పార్క్ చేసి విధులకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి అద్దాలు పగుల గొట్టి ఉన్నాయి. కారులో ఉన్న బ్యాగు కనిపించలేదు. అందులో రూ.5వేలు, దుస్తులు ఉన్నాయి. బాధితుడు శనివారం రాత్రి పోలీసులు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్పలో నివసిస్తున్న బసోడి శివకుమార్ పాన్ వ్యాపారం చేస్తుంటాడు. ఈనెల 3వ తేదీ బేగంబజార్ వెళ్లి పాన్‌కు సంబంధించిన సామాన్లు కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో అమీర్‌పేట మైత్రివనం వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న జొమాటోలో పనిచేస్తున్న వ్యక్తి అతడిని ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన శివకుమార్‌ను స్థానికులు అంబులెన్స్‌లో ప్రైమ్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి కుటుంబ సభ్యులు మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. బాధితులు శనివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఔట్ సోర్స్ ఉద్యోగి అదృశ్యం



భద్రయ్య (ఫైల్)

అల్వాల్, మే 5 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం సక్రమంగా లేని ఓ వ్యక్తి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు అల్వాల్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఓల్డ్‌అల్వాల్, ప్రశాంత్‌నగర్ ప్రాంతానికి చెందిన షైలవరపు భద్రయ్య(55) జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ సెక్షన్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి. గత సంవత్సరం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో కిందపడటంతో ఆయన తలకు గాయాలయ్యాయి. దీంతో కటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించడంతో ఆరోగ్యం కుదుటపడింది. కాగా, భద్రయ్య కొద్ది నెలలుగా జీహెచ్‌ఎంసీలో విధులకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 1న ఉదయం 7 గంటలకు కుటుంబసభ్యులకు చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద భద్రయ్య కోసం వెతికినా ఆచూకి లభ్యం కాకపోవడంతో ఆదివారం అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం ఎవ్వరికైనా తెలిస్తే ఈ ఫోన్ నెంబర్‌కు 8712663258 సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సురేష్ తెలిపారు.

తెలంగాణ స్టేట్ అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, మే 5 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంప్రదాయ కళలను రాబోయే తరానికి అందించాలని ఐఏఎస్ విశ్రాంత అధికారి వీ.ఎస్.విష్ణు, హరికథా కళాకారులు ఉమా మహేశ్వరి, డిఫెన్స్ అకౌంట్స్ అదనపు కంట్రోలర్ సంగీత అన్నారు. అంతర్జాతీయ నాట్య దినోత్సవం సందర్భంగా ది డ్యాన్స్ ఇండియా సంస్థ మ్యాగజైన్ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయగానసభలో తెలంగాణ స్టేట్ అవార్డుల ప్రదాన సభ జరిగింది. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ.. అవార్డులు ప్రోత్సాహాన్ని ఇవ్వడంతోపాటు సమాజ ప్రగతికి తమ రంగాల ద్వారా మరింత కృషి చేసేలా ప్రోత్సహిస్తాయన్నారు. సిల్వర్ గుంగ్రూ అవార్డును నృత్యగురువులు కళాకృష్ణకు, పసుమర్తి శేషుబాబుకు అందజేశారు. వివిధ రంగాలకు చెందిన యశోద ఠాకూర్, మహ్మద్‌రఫీ, సంజయ్‌జోషి, మంతా శ్రీనివాస్, చారి, మధుసూదన్, మాధవిశర్మ, పవన్‌కుమార్, మంజు, సోను, మృత్యుంజయం శర్మ, లక్ష్మీప్రియలకు అవార్డులు అందజేశారు. కార్యక్రమ నిర్వాహక సంస్థ కో-ఆర్డినేటర్ ఎం.భారతి, టీ.ఆర్.విక్రమ్‌కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం

రాంనగర్, మే 5 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల్లో అంతర్లీనంగా నిక్షిప్తమైన సృజనాత్మకతను వెలికితీయడానికి తెలంగాణ బాలోత్సవం సంస్థ ఎంతో కృషి చేస్తుందని కేంద్ర బాల సాహితీవేత్త చొక్కాపు వెంకటరమణ ప్రశంసించారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం సమ్మర్ క్యాంపు ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22వ తేదీ వరకు బాలోత్సవం సమ్మర్ క్యాంపు కొనసాగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో విద్య ఒక్కటే కాదని కళలు, క్రీడలలోనూ ప్రావీణ్యత సాధించాలని చిన్నారులకు సూచించారు. చిన్నారుల్లో జ్ఞాపకశక్తిని ఫోకస్ చేసి ప్రతిభాపాటవాలను మెరుగుపరిచే విజ్ఞాన సమ్మర్ క్యాంపు తెలంగాణ బాలోత్సవం విజ్ఞానదాయకంగా నిర్వహిస్తుందన్నారు. విజ్ఞానదర్శిని ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ.. పిల్లలకు విజ్ఞానశాస్త్ర, సామాజిక పర్యావరణ, ప్రకృతి పాఠాలు, మానవ సంబంధాలు వంటి విషయాలపై అవగాహన పెంపొందించుకోవడానికి సమ్మర్ క్యాంపులు దోహదపడతాయన్నారు. తెలంగాణ బాలోత్సవం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆంగ్ల భాష మోజులో పడి తెలుగు మరిచి పోతున్న ఈ తరానికి తెలుగు మాధుర్యాన్ని పంచే బాధ్యత, అమ్మదనాన్ని, తెలుగు దనాన్ని తెలంగాణ బాలోత్సవం నేర్పిస్తుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం కార్యదర్శి ఎన్. సోమయ్య, ఉపాధ్యక్షురాలు మమత కె.సుజావతి, కోశాధికారి బుచ్చిరెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజ్ఞానదర్శిని ప్రతినిధి రమేష్